


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 07 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3




# భగవద్గీత సర్వ మానవాళికి జీవిత మార్గదర్శిని





















భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

శ్రీకృష్ణుడు ప్రబోధించిన భగవద్గీత సర్వ మానవాళికి జీవిత మార్గదర్శిని అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, శ్రీ భారతీ తీర్థ సన్మాన గ్రహీత, ఆర్ష విద్య తపస్వి పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారి ఆదేశానుసారం నిర్వహించిన ద్వి సహస్ర గళ సంపూర్ణ భగవద్గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగి ంచారు. కురుక్షేత్ర రణర ంగంలో అర్జనుడు విషాదంలో మునిగి పోయినప్పుడు, శ్రీకృష్ణ పరమా త్ముడు అందించిన ఈ బోధనలు నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి ఒత్తిడిని, అజ్ఞానాన్ని తొలగించడానికి ఉపయోగ పడుతు న్నాయని అన్నారు.మనం చేసే ప్రతి పనిలో ఫలితంపై ఆశపెట్టు కోకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొ న్నారు. జీవితంలో సుఖాలు, కష్టాలు, గెలుపో టములు ఏవైనా ఎదురైనప్పుడు మనిషి ఒకేలా ఉండాలని అన్నారు.మనలో దాగి ఉన్న అనంతమైన శక్తిని పుణ్య కార్యాలకే ఉపయోగించాలని అన్నారు.అంతటి శక్తిని సత్కా ర్యాలకే కోసం వినియోగించేందుకు భగవద్గీత ప్రవచనాలు దోహదపడుతాయని అన్నారు.ప్రతి మానవుడు తన పరిధిలో ధర్మాన్ని ఆచరించడమే ఆ భగవంతునికి ఇచ్చే గొప్ప అర్చన అన్నారు. భగవద్గీతను పఠించడం,ఆ పరమాత్మ దివ్యవాణిని వినడం అనేది మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు.ఒకే చోట ఒకే సమయంలో వేల మంది సాధ కులతో పరమ పవిత్రమైన భగవద్గీత పారా యణం చేయడం ఈ ప్రాంత ప్రజల అదృ ష్టమని అన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, శాంతిని, సద్భా వనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్ర మాలు దోహదపడతాయని అన్నారు. అంతకుముందు దత్త పీఠంకు చెందిన రమ్యశ్రీ బృందం ఆధ్వర్యంలో భగవద్గీత సహస్ర గళార్చనను ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్ర మంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వో త్తమ్ రెడ్డి, మొరిశెట్టి లక్షాది, నిర్వాహకులు బోనగిరి విజయ్ కుమార్, బ్రాహ్మం డ్లపల్లి మురళీధర్, నరేంద్రుని విద్యాసాగర్, పబ్బా ప్రకాష్ ,గోపారపు రాజు, ఈగ దయాకర్, సోమా శ్రీశైలం, తోట లచ్చయ్య, తాళ్లపల్లి రామయ్య, దేవ రశెట్టి సోమయ్య, సోమ శ్రీశైలం,గుడిపాటి రమేష్, నూక రవిశంకర్, సోమా ప్రవీణ్, గుండా వెంకన్న, బోనగిరి నాగలక్ష్మి, వనం మాధవి, బొల్లం సురేష్ , మీలా లక్ష్మణరావు, చల్లా లక్ష్మీకాంత్, బెలిదే శ్రీనివాస్, యాదా కిరణ్ కుమార్ , నంద్యాల నరేందర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్ , బచ్చు పురుషోత్తం పట్టణ ప్రముఖులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంతానలేమి సమస్యకు ఆధునిక వైద్యంతో పరిష్కారం

-డాక్టర్ గరిమెళ్ల సీత

భానుపురి /సూర్యాపేట టౌన్




మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి కారణంగా ప్రస్తుత సమాజంలో సంతానలేమి సమస్యలు పెరుగుతున్నాయని, అయితే అత్యాధునిక వైద్య విధానాల ద్వారా ఈ సమస్యలను అధిగమించి సంతాన సాఫల్యత సాధించవచ్చని ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు డాక్టర్ గరిమెళ్ల సీత పేర్కొన్నారు. భూన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం విజయవంతమైన సందర్భంగా, పట్టణంలోని ట్రిపుల్ ఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సంతాన సమస్యలతో బాధపడుతున్న నిరుపేద, మధ్యతరగతి దంపతులకు భరోసా కల్పించేందుకే ప్రత్యేకంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ఎంతోమంది దంపతులకు ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు, నిపుణుల ద్వారా అవగాహన, మార్గదర్శనం అందించామని ఆమె వివరించారు. సంతాన సమస్యలు ఉన్నవారు ఎలాంటి సంకోచం లేకుండా సరైన సమయంలో నిపుణులైన వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆమె సూచించారు. భూన్ ఐవిఎఫ్ ఎల్లప్పుడూ బాధితులకు మానసిక స్థైర్యాన్ని నింపుతూ, అధునాతన సాంకేతికతతో కూడిన నాణ్యమైన చికిత్సను అందుబాటు తక్కువ ఖర్చుతో అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో భాగస్వా ములైన వైద్య బృందానికి, సిబ్బందికి, సహకరించిన స్థానికులకు ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ విజయోత్సవ సభలో వైద్య సిబ్బంది, చికిత్స ద్వారా లబ్ధి పొందిన పలువురు దంపతులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే






భానుపురి/సూర్యాపేట టౌన్

భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆద్య ఈవీ వరల్డ్ ఎంజీ వన్ భూమి ఎలక్ట్రికల్ బైక్, ఆటో షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్,నిర్వహణ తక్కువ ఖర్చు ఉండ టంతో వాహనదారులు ఎలక్ట్రికల్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.ప్రపంచానికి పర్యా వర ణ కాలుష్యం ముప్పుగా మారిన నేపథ్యంలో విద్యుత్ వాహనాల వాడకం తప్పనిసరైందని అన్నారు. వాహనదారులకు నాణ్యమైన సేవలను అందించాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఎంజీ వన్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాలు సామా న్యులకు అందుబాటులో ఉండేలా, పర్యావరణ హితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో తయారు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, పిడమర్తి కీర్తి లవన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది దండు మైసమ్మ ఆలయ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, అబ్దుల్ రహీం, కంపెనీ ఎండి సుప్రీత్ రెడ్డి, జిల్లా డీలర్ బూర మల్సూర్ గౌడ్,శుభం ఈవీ కోర్ మెంబర్ అమరగాని రాములు గౌడ్,వీరారెడ్డి, నిర్వాహకులు బానోతు పాపయ్య చిలుకమ్మ, సంజయ్ కుమార్, నారాయణ, జనార్ధన్, ప్రవీణ్ కుమార్, మజుబుద్దిన్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వైద్య రంగంలో సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం





-కుంట్ల సుకన్యరెడ్డి పదవి విరమణలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ

భానుపురి/సూర్యాపేట టౌన్

ప్రజారోగ్య వైద్య రంగంలో 36 యేళ్ల సుదీర్ఘకాలం గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, తెలంగాణ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అన్నారు. సూర్యాపేట జిల్లా వాస్తవ్యురాలు కుంట్ల సుకన్యరెడ్డి వర్కట్పల్లిలో పబ్లిక్ హెల్త్ ఆఫీసర్గా పదవి విరమణ పొందుతున్న సంద ర్భంగా ఆదివారం స్థానిక బాలాజీ బాంకెట హాలో ఏర్పాటు చేసిన సన్మానోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్యశాఖలో అంచలంచెలు గా ఎదుగుతూ ఎంతో మంది రోగులకు తన సేవలు అందించిన సుకన్యరెడ్డి పదవి విరమణ పొందడం వైద్యశాఖకు తీరని లోటన్నారు. ఉద్యోగ బాధ్యతల నిర్వహణ తో పాటు వైద్య ఉద్యోగులు ఎదుర్కొ ంటున్నా పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిం చడంలో కుంట్ల సుకన్య కృషీ అద్వితీయమని పలువురు కొనియా డారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని ఆమె భావి జీవితం ఆనం దంతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్యాధి కారులు, వైద్య సిబ్బంది సుకన్యరెడ్డిని పూలమా లలు శాలువాలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, దేశగాని పాప య్య, నర్సింహా చారి,బోల్లేపల్లి భాస్కర్ రాజు, చెరుకు యాదగిరి, లూర్ధు మేరీ, జానీ బేగం, తాదూరి వెంకన్న, రంగమ్మ, జానకి రెడ్డి, జయలక్ష్మి లతో పాటు వైద్య సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్లపై గణేష్ మండపాలు ఏర్పాటు చేయొద్దు

భానుపురి/సూర్యాపేట టౌన్



వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించే ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ కోరారు. గణేష్ మండపాలను రోడ్లపై ఏర్పాటు చేయవద్దని, తద్వారా వాహనాల రాకపోకలకు, పౌర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర సేవల రాకపోకలకు ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు ముందుగానే పోలీసుల అనుమతి తీసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే ప్రాంతం, ఉత్సవ కమిటీ వివరాలను పోలీసులకు తెలియజేయాలని అన్నారు. దీనివల్ల మండపాల వద్ద అవసరమైన భద్రతా చర్యలను పోలీసులు పర్యవేక్షించడంతో పాటు, అవసరమైన చోట పగలు, రాత్రి పోలీస్ బీట్లు, పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తారని తెలిపారు.పోలీసుల వద్ద మండపం వివరాలు నమోదు చేయడం ద్వారా ప్రతి గణపతి విగ్రహానికి ప్రత్యేక నంబర్ కేటాయిస్తామని తెలిపారు. నిమజ్జనం సమయంలో ఏ రోజు నిమజ్జనం చేసుకోవాలి, ఏ మార్గంలో వెళ్లాలి అనే విషయాలపై పోలీసుల నుంచి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తామని చెప్పారు.అందరూ కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఉత్సవ కమిటీలు పోలీసులతో సమన్వయం చేసుకుని నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.

# తెలంగాణ వ్యవసాయ మార్కెట్ దడువాయి సదస్సు విజయవంతం చేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



తెలంగాణ వ్యవసాయ మార్కెట్ దడవాయి యూనియన్ సమావేశం మంగళవారం ఉదయం రవీంద్రభారత్ హైదరాబాదులో సదస్సు జరుగుతుందని సూర్యాపేట వ్యవసాయం మార్కెట్ దడువాయి యూనియన్ ఉపాధ్యక్షులు రేగట్టి సందీప్ పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్మిక శాఖ మంత్రి వివేక్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరావు, నాగన్న గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు తెలిపారు. కావున తెలంగాణ వ్యవసాయ మార్కెట్ దడువాయి యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

# భక్తి విశ్వాసాల ప్రతిరూపమే దుర్గామాత





భానుపురి/సూర్యాపేట కల్చరల్

భక్తుల విశ్వాసం అచంచల నమ్మకంతో ఆరాధిం చినప్పుడే జగన్మాత శ్రీదుర్గామాత ఆశీస్సులు లభిస్తా యిని, ఒక దేవాలయం నిర్మించే సంకల్పం సత్ సంప్రదాయమని, ఇది లోక కళ్యాణార్థం మంచి నిర్ణయమని ప్రవచనకర్త రాజేశ్వరి శర్మ ఉద్బోధిం చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ లో జరుగుతున్న శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి ప్రతిష్టాపన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మూల మంత్ర అనుష్టానములు, మండప దేవత హోమములు, పంచామృత ఆదివాసం, సాయంత్రం పుష్పాదివాసము, వస్త్రాధి వాసం, తదుపరి తీర్థ ప్రసాద వితరణ నిర్వహి ంచారు. చివరి రోజైన నేడు ధ్వజస్తంభ ప్రతిష్టాపన, దిష్టికుంభము, పూర్ణాహుతి, వేదాదిమంది భక్తులకు తదియారాధన నిర్వహించ బడుతుందని ట్రస్ట్ చైర్మన్ ఉప్పల గురునాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచి కామాక్షి జ్యోతిర్లింగ జాతీయ సభ్యులు శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు మంచాల రంగయ్య, గుండా రమేష్, నూనె యుగంధర్, తల్లాడ వెంకటేశ్వర్లు, గజ్జల రవీందర్, మంచాల అంబరీష, కర్నాటి మధు, వీర్లపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ ఉద్యమంలో నాయకులు భాగస్వామ్యం కావాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఓట్లు అడిగిన నాయకులు ప్రజల అవసరాల కోసం మంజూరైన బుల్లెట్ ట్రైన్ పక్కదారి తీసుకెళ్తుంటే కొనసాగుతున్న ఉద్యమంలో భాగస్వాములు ఎందుకు కారని తెలంగాణ అమరవీరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి సేవా ట్రస్ట్ అధ్యక్షులు సిద్ధార్థ రెడ్డి ఆరోపించారు. బుల్లెట్ రైలు సాధన రిలే నిరాహార దీక్షలు వేణుగోపాల్ రెడ్డి సేవా ట్రస్ట్ సభ్యులు ఆదివారం 24వ రోజు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు పరిష్కరించలేని నాయకులు మంజూరైన బుల్లెట్ ట్రైన్ కాపాడుకునే సమరంలో కనీస సంఘీభావం తెలిపే తిరగలి నాయకులకు ప్రజలు ఎలా ఓటు వేస్తారని మండిపడ్డారు. బుల్లెట్ ట్రైన్ ఉద్యమం కు ప్రజల సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ దీక్షలో వేణు, కృష్ణయ్య, గోపి, భరణి కుమార్ ,ప్రవీణ్ అంజయ్య, బాలయ్య ,శివశంకర్ ,రోహిత్ ,శివ చరణ్, రమేష్ తదితరులు దీక్షలు కూర్చున్నారు. బుల్లెట్ ట్రైన్ దీక్షకు మేర సంఘం సంఘీభావం. బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో 24వ రోజు తెలంగాణ అమరవీరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి సేవా ట్రస్ట్ సభ్యులు కూర్చోగా ఈ దీక్షకు సూర్యాపేట పట్టణ మేర సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి శంకర్ దాస్ మీద దీక్ష చివరి వరకు భారీ ర్యాలీ బుల్లెట్ ట్రైన్ కావాలంటూ నిరసన వ్యక్తం చేస్తూ దీక్షా శిబిరం వద్ద మద్దతు పలికారు. బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి ఎప్పుడు పిలుపునిచ్చిన మేర సంఘం ఆధ్వర్యంలో ఉద్యమంలో పాల్గొంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సంఘీభావం తెలిపిన వారిలో మునగాల సతీష్ కృష్ణ సిద్ధప్ప వెంకటేశ్వర్లు, ఉపేందర్ ,మురళి, వెంకట్, సాయి, వీరేశం, రమాదేవి, వెంకట్, సువర్ణ వర్ష అమ్మ దివ్య, సంతోష్ నరేందర్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్




ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ వాతావరణం, హింస, సామ్రాజ్యవాద దురాక్రమణలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలబడి శాంతి కోసం ఉద్యమించాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె వి ఎల్ పిలుపునిచ్చారు. సూర్యాపేటలో ధర్మ బిక్షశీ భవనములో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యుద్ధాల వల్ల సాధారణ ప్రజలే తీవ్రంగా నష్టపోతున్నారని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆయుధ పోటీకి, యుద్ధాలకు వెచ్చిస్తున్న భారీ నిధులను ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు కేటాయి ంచాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో శాశ్వత శాంతి నెలకొల్పేందుకు దేశాల మధ్య స్నేహ సంబంధాలు, పరస్పర గౌరవం, సహకారం పెంపొందాల్సిన అవసరం ఉందన్నారు. మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని సూచించారు.శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ కోసం యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కె వి ఎల్ పిలుపునిచ్చారు. ప్రజలను సభ్యత్వం చేర్పించడం ద్వారా వెళ్లాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా మహాసభలు నిర్వహిం చడానికి సమయత్వం కావాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతి సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోగిట్టి మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అనంతల మల్లేశ్వరి, సహాయ కార్యదర్శి సా రెడ్డి వెంకట్ రెడ్డి, గాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు అభివృద్ధికై శ్రీ కృష్ణదేవరాయ ట్రస్ట్ సేవలు



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా మున్నూరు కాపులకు ఉపయోగపడేలా, పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా శ్రీ కృష్ణదేవరాయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీనగర్, పెద్దమ్మ తల్లి గుడి సమీపంలో ఉన్న ఖమ్మం హైవే పక్కన మున్నూరు కాపు సామాజిక వర్గ కార్యాలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కోసం కేటాయించిన 20 గుంటల స్థలంలో తొలిదశలో ఫంక్షన్లు, చిన్న చిన్న శుభకార్యాలు జరుపుకోవడానికి వీలుగా కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్నూరు కాపు వర్గంతో పాటు ప్రజలందరికీ అందు బాటులో ఉండేలా ఈ హాల్ ఉపయోగపడనుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ట్రస్ట్ ప్రాంగణంలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం విద్యార్థుల వసతి గృహం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దీనికోసం స్థానిక ఎంపీ లు, ఎమ్మెల్సీల సహాయ సహకారాలు తీసుకొని భవనాన్ని మరింత విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు, పేద విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా ట్రస్ట్ కార్యకలాపాలు ముమ్మరం చేస్తామని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్ర మంలో శ్రీకృష్ణదేవరాయ చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి దేగల రమేష్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు మానేపల్లి లక్ష్మయ్య, ట్రస్ట్ సభ్యులు సకినాల కృష్ణ, జి.జానకి రాములు, జి. నగేష్, గౌరవ అధ్యక్షులు దంతాల వీరన్న, జిల్లా ఉపాధ్యక్షులు మాదంశెట్టి వీరన్న, ప్రధాన కార్యదర్శి తోట శ్రవణ్, ప్రముఖ వైద్యులు శ్రీరామ్ కుమార్, సుబ్రహ్మణ్యం, కుడకుడ స్నేహ నగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుప్పాల వీరన్న, భారత మాజీ సైనికులు సిద్ది అశోక్ కుమార్, గాలి వెంకటేశ్వర్లు, సామాజిక వర్గ ప్రతినిధులు లాదినేని సురేష్, తోట శంకర్, మాదంశెట్టి నాగేశ్వరరావు, కృష్ణ, రాధాకృష్ణ, వేణుగో పాలకృష్ణ, సురేష్, ఉమేష్ నాయుడు, గట్టు అశోక్ కుమార్, మహేందర్, రాగం నగేష్, లాగినేని రమేష్, నల్లగుంట్ల నాగేందర్, దంతాల సాయి నవీన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘం కార్యాలయం ప్రారంభం

భానుపురి/సూర్యాపేట టౌన్



మేరు సంఘం సమస్యలు, సమావేశాలు నిర్వహించు కొనుటకు గాను సంఘ కార్యాలయాన్ని ఆదివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లో సంఘ ముఖ్య అతిది అడ్వకేట్ మేడిగ ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతు నూతనంగా ఎన్నికైన కమిటీ సంఘ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాలని అన్నారు. సంఘ అధ్యక్షులు మునగాల సతీష్ మాట్లాడుతూ నేటి నుండి సంఘ సమస్యలు, సమావేశాలు ఈ కార్యాలయం నుండి జరుగుతాయని, ప్రతి ఒక్కరూ తమ తీరిక సమయాల్లో కార్యాలయానికి వచ్చి సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం 50 సంవత్సరాలు దాటిన మేరు కులస్టులకు వ పెన్షన్ కల్పించాలని, మేరు కులాన్ని బిసి డి నుండి బిసి ఏ గ్రూప్ కు మార్చాలిని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం కార్యదర్శి కర్నె ఉపేందర్, కోశాధికారి తెంబరేణి కృష్ణ, గట్ల సిద్ధప్ప, తెంబరేణి వీరేష్, కీర్తి వెంకటేశ్వర్లు మేడిగ శ్రీనివాస్ (సీనియర్ విలేకరి యర్కారం ), నిమ్మల వెంకటేశ్వర్లు, వాడపల్లి మురళి, గట్ల సువర్ణ, టెంబరేణి సరస్వతి, గట్ల వర్సమ్మ, మునగాల రమాదేవి, తెంబారిని దివ్య, దీకొండ మల్లేష్, దీకొండ శోభ, రామగిరి జ్యోతి, అదిమూల శ్రీనివాస్, అదిమూల మహాలక్ష్మి, మేడిగ మహేశ్వరీ (యర్కారం ), వాడపల్లి రాజేష్, వాడపల్లి దివ్య, రామగిరి శివసాయి( ఈవెంట్స్ )తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ--ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా మరియు రాజకీయ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రకటించిన ఎస్సీ--ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్‌లోని హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఎస్సీ రిజర్వేషన్లు అమలులో రోస్టర్ పాయింట్ విధానం సవరణ చేయాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది తల్లమల్ల హస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి ఎస్టీలకు 10 రిజర్వేషన్లు శాతం పెంచాలి ఎస్సీ రిజర్వేషన్ అమలులో రోస్టర్ పాయింట్స్ విధానం మార్చాలి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఎస్సీ–ఎస్టీ కుటుంబాలకు ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలి.ప్రభుత్వ టెండర్లు, కాంట్రాక్టులు మరియు కొనుగోళ్లలో, ప్రభుత్వ ప్రోత్సాహాలను తీసుకున్న ప్రైవేటు విద్యాలయాల్లో ప్రైవేట్ రంగ సంస్థలలో ఎస్సీ–ఎస్టీలకు ప్రత్యేక రిజర్వేషన్‌ను అమలు మరియు ఎస్సీ సంక్షేమం కోసం ప్రకటించిన ప్రత్యేక కార్పొరేషన్లను బలోపేతం చేసి, తగిన నిధులు కేటాయించాలి ఎస్టీల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్లు, ఐటీడీఏలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎస్సీ–ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, గురుకుల విద్య విద్యా ప్రోత్సాహకాలను మరింత బలోపేతం చేయాలి అన్నారు.

# నాణ్యమైన సేవలను అందించి అభివృద్ధి చెందాలి






భానుపురి/సూర్యాపేట టౌన్

నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదర్ పివోపి జిప్సమ్, పివిసి వర్క్ షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు మెచ్చే విధంగా పనులు చేయాలని, వర్క్ ఆర్డర్లు పెరిగేలా సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాది, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, ఫారూక్, నాయకులు అబ్దుల్ రహీం,నిర్వాహకులు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట లో బొమ్మరిల్లు గ్రాండ్ హోటల్



భానుపురి/సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన హోటల్ బొమ్మరిల్లు గ్రాండ్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వ్యాపారంలో మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హోటల్ బొమ్మరిల్లు గ్రాండ్ నిర్వాహకులు మాట్లాడుతూ వెజ్ అండ్ నాన్ వెజ్ తో పాటు టిఫిన్స్ లభిస్తాయని తెలిపారు.తాము అందించే క్వాలిటీ, క్వాంటిటీ టేస్టీ ఫుడ్స్ ను సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హోటల్ బొమ్మరిల్లు గ్రాండ్ నిర్వాహకులు మీలా వంశీ వెంకటరెడ్డి,పలువురు ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేపై రైతులకు అవగాహన

భానుపురి/సూర్యాపేట , సెప్టెంబర్ 6:



మండలంలోని ఈదులూరు గ్రామంలో అదివారం మండల వ్యవసాయాధికారి ఎడవల్లి గిరి ప్రసాద్ వరి, పత్తి పంటలను పరిశీలించి, పంటల యాజమాన్యం, డిజిటల్ క్రాప్ సర్వేపై రైతులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాతావరణ వేడిమిని తట్టుకునేందుకు లీటరు నీటికి 2% యూరియా ద్రావణం లేదా 19:19:19 / 13:0:45 వంటి నీటిలో కరిగే ఎరువులను పిచికారీ చేయాలని, రసం పీల్చే పురుగుల నివారణకు లీటరు నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 0.5 గ్రాముల ఎసిటమీప్రిడ్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా బిపిటి–5204 (సాంబమసూరి), ఆర్ఎన్ఆర్–15048, కేఎన్ఎం–1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్–44 (సిద్ది), కేఎన్ఎం–7715 రకాలకే ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందని, బోనస్ పొందేందుకు రైతులు విత్తనాల కొనుగోలు బిల్లు, పట్టాదార్ పాస్‌బుక్‌తో సంబంధిత డీలర్ వద్ద సెప్టెంబర్ 10 లోగా ఆన్‌లైన్ నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. సాగు వివరాలు, భూమి విస్తీర్ణాన్ని జియో–ట్యాగింగ్ ద్వారా ఒకే డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేస్తున్నారని,ధాన్యం కొనుగోళ్లు, ఎరువులు, విత్తనాల అవసరాల ను ఖచ్చితంగా అంచనా వేయడానికి ఈ డేటా ఉపయోగపడుతుందని, గ్రామాల్లోకి వచ్చే సర్వే సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కె. పరుశురాములు, కె. నవీన్ కుమార్, డిసిఎస్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కింగ్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

భానుపురి/సూర్యాపేట , సెప్టెంబర్ 6,




లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రానికి గ్రామపంచాయతీ కార్యాల యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో స్థానిక ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 200 మందికి వైద్య నిపుణులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి గుడిపాటి శ్రీమన్నారాయణ సుజాత, గుడిపాటి హరినారాయణ పద్మ దంపతులు ఆర్థిక సౌజన్యం అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్‌మోహన్ రేపాల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. నల్గొండకు చెందిన ప్రముఖ ఆ ర్ ఎల్ హాస్పిటల్' వైద్య బృందం ఆసుపత్రి చైర్మన్ దుబ్బాక రాము ఆధ్వర్యంలో ఈ శిబిరంలో పాల్గొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జీ ఎల్ టి జాయింట్ కోఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, జోన్ చైర్‌పర్సన్ డెంకెల సత్యనారాయణ, డి సీ చైల్డ్‌హుడ్ క్యాన్సర్ చైర్‌పర్సన్ బుడిగ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, సెక్రటరీ మంగదుడ్ల శ్రీనివాస్, ట్రెజరర్ కల్లూరి వెంకటేశ్వర్లు, చార్టర్డ్ ప్రెసిడెంట్ చిక్కు శేఖర్, క్లబ్ అడ్వైజర్ రెడ్డిపల్లి సాగర్, బసవోజు వినోద్ కుమార్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, లయన్స్‌క్లబ్ సభ్యులు గుడిపాటి పద్మ, రాపోలు లక్ష్మి, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, బండా మల్లారెడ్డి, కొట్టారు సత్యనారాయణ శర్మ, బొడ్డుపల్లి వెంకన్న, ఐతగోని లక్ష్మీనారాయణ, గోశిక ఉమాపతి, జెల్లా అశోక్, శ్రీపాద రామకృష్ణ, మన్నెం ఆంజనేయులు, మాదగోని రామకృష్ణ , మేడి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కిట్స్ అధ్యాపకుడు డాక్టర్ రామయ్యకు ఉత్తమ పురస్కారం

భానుపురి/సూర్యాపేట , సెప్టెంబర్ 6:




ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా), తెలంగాణ స్టేట్ సెంటర్ ఆధ్వర్యంలో వరంగల్ కిట్స్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ వీర్లపాటి రామయ్యకు ఉత్తమ ఇంజనీరింగ్ ఉపాధ్యాయ అవార్డు – 2026 లభించింది. విద్యాబోధన, పరిశోధన, పరిపాలనా రంగాల్లో 32 సంవత్సరా లకు పైగా ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి, కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా ప్రొఫెసర్ డాక్టర్ వీర్లపాటి రామయ్య, కర్నాటి ఉమా మహేశ్వరి దంపతులకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. డాక్టర్ రామయ్య గతంలో సీఈఈఆర్ఐ పిలానీలో సైంటిస్ట్‌గా సేవలందించారు. కాకతీయ యూనివర్సిటీ ఈఈఈ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా (2004–2014) బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, కిట్స్ వరంగల్‌లో పలు కీలక పదవుల ను అలకరించారు. ఇప్పటివరకు 32కు పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను సమర్పించిన ఆయన, పరిశ్రమలు–విద్యాసంస్థల మధ్య అనుసంధానాన్ని పెంపొం దించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ నాయక్ బానోతు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం శతాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ ఎ.శ్యామ్ మోహన్, ఉస్మానియా ఈసీ మెంబర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'పల్లె ప్రగతి' రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్న సర్పంచులు

భానుపురి/సూర్యాపేట , సెప్టెంబర్ 6:




హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిర్వహించిన సమర్థ నాయకత్వంతో పల్లె ప్రగతి రాష్ట్రస్థాయి అవగాహన సదస్సులో మండలానికి చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు. మండలంలోని పందెనపల్లి గ్రామ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునికుంట్ల గ్రామ సర్పంచ్ గుల్లి నరేష్ ఈ సదస్సుకు హాజరై పంచాయ తీరాజ్ బలోపేతం, పల్లెల సుపరిపాలనపై నిర్వహించిన చర్చల్లో భాగస్వాము లయ్యారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకత్వంతోనే పల్లెల ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా కట్టంగూర్ మండల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గుల్లి నరేష్ మాట్లాడుతూ మంత్రి సీతక్క దిశానిర్దేశం, నాయకత్వ పటిమపై ఇచ్చిన సూచనలు తమకు ఎంతగానో స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. సదస్సులో లభించిన అవగా హనతో తమ గ్రామాలైన పందెనపల్లి, మునికుంట్లలో మరింత మెరుగైన పాలన అందించి, ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.